విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 194 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

# అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి

- అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం
- మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం
- నీరుకొండపై తెలుగు వైభవ ప్రతీకగా భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం
- నిర్మాణాల్లో వేగం, నాణ్యతపై రాజీ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.

**కీలక నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్**

అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం

వివరాలు 2లో..

# పరిశీలన తర్వాతే అనుమతులు

- ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్
- ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించాకే అనుమతివ్వాలన్న మంత్రి లోకేశ్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచన
- చింతా ఎనర్జీ, రిలయన్స్ వంటి సంస్థల నుంచి భారీ పెట్టుబడులు
- కొత్త పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు



రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో 31 కంపెనీల పెట్టుబడి ప్రతిపాద నలకు ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరి గిన ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ప్రభుత్వ, కంపెనీల సమయం వృధా కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన 31 కంపెనీల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి

వివరాలు 2లో..



# నా పేషీలో ఉన్న అధికారులు కూడా అలాంటివాళ్లే

- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- కూటమి నేతలు, కార్యకర్తలతో సమావేశం
- తన పేషీలోని అధికారులు కూడా సేవా దృక్పథం ఉన్నవారేనన్న పవన్
- మినీ కలెక్టరేట్లు, ప్రమోషన్లు వంటి మంచి ఆలోచనలు చేస్తున్నారని వెల్లడి
- క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే ప్రజలు నాయకుడిగా అంగీకరిస్తారని స్పష్టీకరణ
- పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగానే భావిస్తానని వెల్లడి

తన పేషీలో పనిచేస్తున్న అధికారులు కూడా సమాజానికి ఏదైనా చేయాలనే తపన ఉన్నవారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదృష్టవశాత్తు తనకు అలాంటి మంచి అధికారులు లభించారని ఆయన ప్రశంసించారు. చిత్తూరు పర్యటనలో భాగంగా కూటమి నేతలు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పవన్ కల్యాణ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా పేషీలోని అధికారులు సమాజ హితం కోరేవారు. సుమారు పదివేల మందికి ప్రమోషన్లు ఆగిపోయిన విషయాన్ని, ప్రతి డివిజన్‌లో మినీ కలెక్టరేట్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు సేవలు మరింత చేరువవుతాయనే ఆలోచనలను

వివరాలు 2లో..

# చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు

- తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబుది దుష్ప్రచారం అంటూ జగన్ ఫైర్
- కల్తీ నెయ్యి ట్యాంకర్లు లోపలికి వెళ్లాయా అని సూటి ప్రశ్న
- కఠిన తనిఖీల తర్వాతే టీటీడీలోకి నెయ్యి ట్యాంకర్లు అనుమతిస్తారని వెల్లడి
- దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని విమర్శ

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. దీనిని పూర్తిగా దుష్ప్రచారంగా అభివర్ణించిన ఆయన, దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "కల్తీ నెయ్యి ఆరోపణలు ఉన్న ఆ ట్యాంకర్లు ప్రసాదం తయారుచేసే పోటులోకి వెళ్లాయా? అందుకు మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా?" అని సూటిగా ప్రశ్నించారు. టీటీడీలోకి వచ్చే ప్రతి నెయ్యి ట్యాంకర్‌ను కఠినమైన తనిఖీలకు గురిచేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఏబీఎల్ సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, టీటీడీ సొంత ల్యాబ్‌లో కూడా పరీక్షలు పాస్ అయితేనే ఆ నెయ్యిని వినియోగానికి

వివరాలు 2లో..



# నా మిత్రుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది



- రెండ్రోజుల పర్యటన కోసం భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్
- విమానాశ్రయంలోనే పుతిన్‌కు స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొననున్న ఇరువురు నేతలు
- రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాలపై కీలక ఒప్పందాల రూపకల్పన
- కాలపరీక్షకు నిలిచిన మన స్నేహబంధం అంటూ మోదీ ట్వీట్

వివరాలు 2లో..

# 'పోలవరం-బనకచర్ల'పై అంగీకారమేదీ తెలపలేదు



- కొన్ని రాష్ట్రాలు ఇంకా అభిప్రాయాలే చెప్పలేదు
- తెలంగాణ ఈఎన్సీకి సీడబ్ల్యూసీ లేఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు(ఏపీ ప్రభుత్వం ఈ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీని ఇటీవల రద్దు చేసుకుంది)కు తాము సూత్రప్రాయ అంగీకారమేదీ తెలపలేదని కేంద్ర జల

వివరాలు 2లో..

# నాలుగు గోడల మధ్య మూడు గంటల ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?



- జగన్ ప్రెస్ మీట్ ఓ డ్రామా అంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్
- పిన్నెల్లి, జోగి రమేశ్ వంటి వారిని జగన్ వెనకేసుకొస్తున్నారని విమర్శలు
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పకడ్బందీగా అమలు చేస్తోందని వెల్లడి
- సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టీకరణ

వివరాలు 2లో..

# ఇండిగోకేమైంది

## మరింత పెరిగిన కష్టాలు

**550కి పైగా విమానాల రద్దు**

**హైదరాబాద్‌లోనే 79 నిలిపివేత**




నిర్వహణపరమైన లోపాల కారణంగా హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, దిల్లీ, ముంబయిల్లోని విమానాశ్రయాల్లో గురువారమూ ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

వివరాలు 2లో..



# ప్రతిపక్ష నేతను కలవొద్దని విదేశీ నేతలకు చెబుతున్నారు

దిల్లీ: విదేశీ అతిథులు భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవకూడదని వారికి కేంద్ర ప్రభుత్వం చెబుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇది పూర్తిగా వారి అభద్రతా భావానికి నిదర్శనమని విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'విదేశీ అతిథులు సాధారణంగా ప్రతిపక్ష నేతను కూడా కలుస్తారు. ఇది పార్లమెంటరీ సంప్రదాయం.

వివరాలు 2లో..

# అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

**నీరుకొండపై తెలుగు వైభవం.. ఎన్టీఆర్ విగ్రహం**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణాల్లో వేగం, నాణ్యత ముఖ్యం**

ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు గోడల మధ్య మూడు గంటల ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?

వైసీపీ అధినేత జగన్ నిర్వహించిన సుదీర్ఘ మీడియా సమావేశంపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నాలుగు గోడల మధ్య మూడు గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారు?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్వలేక, బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో వచ్చి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను పెట్టుకుని హంగామా చేస్తున్నారు. అందరు జర్నలిస్టులను పిలిచి, వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకుంటున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా, జోగి రమేశ్ లాంటి వారిని గొప్ప వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా? తిరుమల పరకామణిలో స్వామివారి హుండీ కొట్టేసిన వారిని వెనకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు" అని మండిపడ్డారు. మహిళలపై దాడులు చేసిన వారిని, గంజాయి సరఫరా చేసే వైసీపీ నాయకులను జగన్ సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు సిగ్గురావడం లేదని, ఆయన నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. "2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టింది. వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకెళుతుంటే, సూపర్ సిక్స్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. "64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ' రెండో విడత కింద రూ.6310 కోట్లు అందించాం. 'దీపం-2' పథకం ద్వారా రూ.2104 కోట్లతో 2.5 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం" అని తెలిపారు. మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 16,397 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని, తుఫాన్ నష్టానికి హెక్టార్‌కు రూ.25 వేలు అందిస్తున్నామని అన్నారు.

"ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు జగన్ రెడ్డీ. మద్యం ద్వారా రూ.3,500 కోట్లు అవినీతికి పాల్పడిన మీరు మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# పరిశీలన తర్వాతే అనుమతులు

-మొదటిపేజీ తరువాయి

రవికుమార్, అనగాని సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదించిన కంపెనీల వివరాలు**

మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది. ఆమోదం పొందిన కంపెనీలు... పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివే...

చింతా ఎనర్జీ- రూ.8,500 కోట్లు-5800 ఉద్యోగాలు
గనేకో త్రీ ఎనర్జీ- రూ.2,140 కోట్లు-1000 ఉద్యోగాలు
శ్రేష్ట రెన్యూవబుల్స్- రూ.70 కోట్లు-339 ఉద్యోగాలు
క్యూపై ఇండియా- రూ.47 కోట్లు-9 ఉద్యోగాలు
క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్- రూ.15 కోట్లు-30 ఉద్యోగాలు
క్వాక్టైర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్- రూ.14 కోట్లు-5-12 ఉద్యోగాలు
సైబ్రా నెక్స్- రూ.10 కోట్లు-10-15 ఉద్యోగాలు

క్యూ బీట్స్- రూ.37 కోట్లు-40 ఉద్యోగాలు
సెనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్- రూ.6 కోట్లు-40 ఉద్యోగాలు
ఫార్టీటూ42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్- రూ.9 కోట్లు-5-8 ఉద్యోగాలు
సిప్సా టెక్ ఇండియా- రూ.1140 కోట్లు-1251 ఉద్యోగాలు
శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్- రూ.62 కోట్లు -500 ఉద్యోగాలు
ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం- రూ.30 కోట్లు-600 ఉద్యోగాలు
నాన్రెల్ టెక్నాలజీస్- రూ.50.67 కోట్లు-567 ఉద్యోగాలు
పీవీఆర్ హస్పటాలిటీస్- రూ.225 కోట్లు-1230 ఉద్యోగాలు
మెగ్లాన్ లీజర్స్- రూ.348 కోట్లు-1700 ఉద్యోగాలు
యాగంటి ఎస్టేట్స్- రూ.61 కోట్లు-250 ఉద్యోగాలు
నాందీ హెూటల్స్- రూ.150 కోట్లు-222 ఉద్యోగాలు
రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్స్- రూ.1622 కోట్లు-1200 ఉద్యోగాలు
రామాయపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్- రూ.1615 కోట్లు-1300 ఉద్యోగాలు
సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్- రూ.45 కోట్లు-300 ఉద్యోగాలు
టీజీవీ ఎస్ఆర్ఏఏసీ- రూ.1,216 కోట్లు-400 ఉద్యోగాలు

శ్రీ వెంకటేశ్వర బయోటెక్- రూ.122 కోట్లు-184 ఉద్యోగాలు
ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్- రూ.182 కోట్లు-415 ఉద్యోగాలు
జీయట్ ఎనర్జీస్- రూ.305 కోట్లు-300 ఉద్యోగాలు
రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్- రూ.141 కోట్లు-600 ఉద్యోగాలు
గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్- రూ.320 కోట్లు-700 ఉద్యోగాలు
మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్- రూ.343 కోట్లు-355 ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్- రూ.1225 కోట్లు-1500 ఉద్యోగాలు
రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్- రూ.193 కోట్లు-426 ఉద్యోగాలు
మాస్ ఫ్యాబ్రిక్ పార్క్- రూ.200 కోట్లు-35000 ఉద్యోగాలు

# నా మిత్రుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల కీలక పర్యటన కోసం గురువారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి పుతిన్‌కు సాదరంగా స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని, ఒకరినొకరు పలకరించుకున్నారు. అనంతరం ఒకే వాహనంలో విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రత్యేక స్వాగతంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో జరగబోయే సమావేశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది, ఇది మన ప్రజలకు ఎంతో మేలు చేసింది" అని పేర్కొన్నారు.

గురువారం రాత్రి ప్రధాని మోదీ తన అధికారిక నివాసమైన లోక్ కల్యాణ్ మార్గ్‌లో పుతిన్‌కు ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. గత ఏడాది మాస్కో పర్యటనలో పుతిన్ కూడా మోదీకి ఇదే తరహాలో ఆతిథ్యం ఇచ్చారు. 2022లో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన నేపథ్యంలో ఢిల్లీ వీధులన్నీ పుతిన్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లతో నిండిపోయాయి. శుక్రవారం జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం ఇరు దేశాల మధ్య సంబంధాలలో అత్యంత కీలకమైనది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో జరుగుతున్న

ఈ సమావేశంలో రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. దీంతో పాటు వాణిజ్యం, ఇంధన భాగస్వామ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలపై కూడా విస్తృతంగా చర్చించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. ఈ పర్యటన ఇరు దేశాల 'ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## నా పేషీలో ఉన్న అధికారులు కూడా అలాంటివాళ్లే

-మొదటిపేజీ తరువాయి

వారు నాతో పంచుకున్నారు. ఇలాంటి మంచి ఆలోచనలు కలిగిన బృందం నాతో ఉండటం సంతోషంగా ఉంది" అని తెలిపారు. రాజకీయాల్లో గుర్తింపు అనేది కష్టాన్ని బట్టి వస్తుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. "క్షేత్రస్థాయిలో నిలబడి పనిచేయకుండా ప్రజలు ఎవరినీ నాయకుడిగా ఆమోదించరు. నేను గుర్తింపు కోసమో, పదవుల కోసమో పాకులాడలేదు. కేవలం ప్రజల కోసం పనిచేశాను. చినుకులను ఇవ్వడం వర్షం గుణం, అలాగే నిస్సహాయులకు అండగా నిలబడటం నాయకుడి లక్షణం. నేను నమ్మే సిద్ధాంతం అదే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో పదవి వస్తే దాన్ని అలంకారంగా కాకుండా ఒక బాధ్యతగా స్వీకరిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు

-మొదటిపేజీ తరువాయి

స్వీకరిస్తారని వివరించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించని ట్యాంకర్లను వెనక్కి పంపడం ఒక సాధారణ ప్రక్రియ అని జగన్ తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో 17 సార్లు, తమ ప్రభుత్వ హయాంలో 18 సార్లు ట్యాంకర్లను తిప్పి పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇంతటి పటిష్టమైన భద్రతా, నాణ్యతా ప్రమాణాలు అమల్లో ఉండగా కల్తీ జరిగిందని ఎలా అంటారని నిలదీశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన ప్రసాదంపై ఆరోపణలు చేస్తున్నారని జగన్ అన్నారు.

## 'పోలవరం-బనకచర్ల'పై అంగీకారమేదీ తెలపలేదు

- మొదటి పేజి తరువాయి

సంఘం స్పష్టం చేసింది. ఈ ఏడాది అక్టోబరు 6న ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ సర్కారు టెండరు పిలిచిన నేపథ్యంలో..ప్రాజెక్టు సర్వే, డీపీఆర్‌తోపాటు ఇతర పనులు చేపట్టకుండా నిలువరించాలంటూ తెలంగాణ ఈఎన్సీ అదే నెల 10న సీడబ్ల్యూసీకి లేఖ రాశారు. స్పందించిన సీడబ్ల్యూసీ గురువారం ప్రత్యుత్తరం రాసింది. అందులోని ముఖ్యాంశాలిలా..

రూ.81,900 కోట్ల ప్రతిపాదిత అంచనాలతో ఈ ఏడాది మే నెల 22న ఏపీ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు(పీఎఫ్ఆర్) పంపింది. టెక్నో ఎకనామికల్ అనుమతులు కోరింది.

పీఎఫ్ఆర్‌ను కృష్ణా, గోదావరి బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీతోపాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు పంపి, వారి అభిప్రాయాలను కోరాం. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు అభిప్రాయాలు, పరిశీలనలను పంపాయి. డీపీఆర్ రూపొందించుకోవడానికి ఈ రోజు వరకు ఏపీ ప్రభుత్వానికి అనుమతులేవీ ఇవ్వలేదు. అనుమతులు వచ్చాకే డీపీఆర్ రూపొందించుకోవాలని సీడబ్ల్యూసీలోని ప్రాజెక్టుల స్క్రీనింగ్ కమిటీ సూచించడంతోపాటు.. అంతర్రాష్ట్ర జల వివాదాలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత నివేదికలు అందజేయాలని లేఖ రాసింది. దీనిపై జులై 14న ఏపీ ప్రభుత్వం జవాబు అందజేసింది.

ప్రాజెక్టు కింద సృష్టించాలనుకున్న కొత్త ఆయకట్టు, స్థిరీకరణ, నీటి వినియోగంపై సమగ్ర వివరాలను ఇవ్వాలని జులై 3న సీడబ్ల్యూసీ మరో లేఖ రాసింది. ఏపీ..జులై 14న సంబంధిత వివరాలను పంపింది. ఆయా అంశాలు స్పష్టంగా లేకపోవడం, నీటి లభ్యత వివరాలలో గందరగోళం ఉండటంతో తిరిగి పంపాలని కోరాం. అనంతరం ఏపీ ప్రాజెక్టు అధికారులతో సమావేశం నిర్వహించాం. స్పష్టమైన వివరాలు తెలియజేయాలని, ప్రాజెక్టు కింద ఈ మేరకు నీళ్లు అవసరమవుతాయో స్పష్టంచేయాలని కోరాం. అక్టోబరు 16న ఏపీ హైడ్రాలజీ విభాగం.. సంబంధిత వివరాలను అందజేసింది. వాటిని సీడబ్ల్యూసీ పరిశీలిస్తోంది. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హైడ్రాలజీకి సంబంధించి కంప్లయన్స్ రిపోర్టు ఇవ్వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరగా.. అక్టోబరు 27న అందజేసింది. ఆ నివేదిక కూడా పరిశీలనలోనే ఉంది. పీఎఫ్ఆర్‌పై కొన్ని రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు' అని సీడబ్ల్యూసీ వివరించింది.

## ప్రతిపక్ష నేతను కలవొద్దని విదేశీ నేతలకు చెబుతున్నారు

- మొదటి పేజి తరువాయి

దీనిని ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాలశాఖ పాటించడంలేదు. విదేశీ అతిథులు భారత్‌కు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడూ ప్రభుత్వం ప్రతిపక్ష నేతను కలవొద్దని చెబుతూ వస్తోంది. కేవలం ప్రభుత్వమే దేశాన్ని నడపదు. మేం కూడా భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాం. విదేశీ నాయకులు ప్రతిపక్షాల అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం' అని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కూడా దీనిపై స్పందించారు. 'విదేశీ అతిథులు ప్రతిపక్ష నేతను కలవడం ప్రోటోకాల్. ప్రజాస్వామ్యంలో కొన్ని నిబంధనలు, సంప్రదాయాలు పాటించాల్సిందే. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఇతర స్వరాలకు చోటివ్వకూడదని చూస్తోంది' అని విమర్శించారు.

**అవి పచ్చి అబద్ధాలు: భాజపా**

ఈ ఆరోపణల్ని భాజపా ముఖ్య అధికార ప్రతినిధి అనిల్ బలూనీ ఖండించారు. అవన్నీ పచ్చి అబద్ధాలని 'ఎక్స్'లో పేర్కొంటూ.. న్యూజిలాండ్, మారిషస్ ప్రధానులతో రాహుల్ కలిసిన ఫొటోలను జతచేశారు. గత ఒకటిన్నరేళ్లలో ఇలా ఐదుగురు నేతలతో ఆయన సమావేశమయ్యారని తేదీలతో సహా చెప్పారు. విపక్షనేత బాధ్యతతో మెలగాలని భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర హితవుపలికారు.

## ఇండిగోకేమైంది

- మొదటి పేజి తరువాయి

పలు విమానాలు రద్దుకావడంతోపాటు ఆలస్యంగా నడస్తుండటంతో గందరగోళం నెలకొంది. దేశంలోనే అతి పెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో విమానాల్లోని ప్రతి మూడింటిలో రెండు ఆలస్యంగా నడిచాయి. గురువారం మొత్తం 550కిపైగా జాతీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. మిగతావి ఆలస్యంగా నడిచాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 79 విమానాలు రద్దయ్యాయి. దిల్లీలో 172, ముంబయిలో 118, బెంగళూరులో 100, కోల్‌కతాలో 35, చెన్నైలో 26, గోవాలో 11 రద్దయ్యాయి.

విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు సరైన సమయంలో చెప్పకపోవడంతో వందల మంది శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. చెక్-ఇన్ పూర్తయి లోపలికి వెళ్లాక మీరు వెళ్లాల్సిన విమానం రద్దయిందంటూ చెప్పడంతో ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బందిపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిలో ఒకరిపై ప్రయాణికులు దాడి చేశారు. తొలుత వివిధ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన 20 విమానాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే 20 విమానాలు మాత్రమే రద్దయ్యాయంటూ ఇండిగో సిబ్బంది ప్రకటించారు. కానీ వీటికి అదనంగా 39 విమానాలను రద్దు చేయడంతో వేల మందిపై ప్రభావం పడింది. మరోవైపు నిర్దేశిత సమయానికన్నా ఆలస్యంగా విమానాలు బయల్దేరుతాయన్న సమాచారంతో సుమారు 3వేల మంది ప్రయాణికులు గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 4గంటల వరకూ ఎదురుచూశారు. చెన్నైలో ఒక వివాహానికి హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు చెందిన 20 మంది టికెట్లు బుక్ చేసుకున్నారు. ఉదయం 6.30 గంటలకు విమానం బయల్దేరుతుందని సంక్షిప్త సమాచారం రాగా తెల్లవారుజామున 5 గంటలకే వారు విమానాశ్రయం చేరుకున్నారు. విమానం వెళ్లేందుకు ఆలస్యమవుతుందని, ఉదయం 10.30 గంటలకు పంపుతామంటూ చెప్పడంతో వారు సరే అన్నారు. మధ్యాహ్నం 2 గంటలైనా విమానం రాకపోవడంతో వారు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. హైదరాబాద్ నుంచి కొచ్చిన్‌కు వెళ్లాల్సిన విమానం గురువారం కూడా రద్దవడంతో శబరిమలకు వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు విమానాశ్రయంలో నిరసన చేపట్టారు.

**ఫిబ్రవరి వరకూ ఇంతేనా...!**

విమాన సేవలను సాధారణ స్థితికి తేవడమే తమ తక్షణ లక్ష్యమని, సమయ పాలనపై పని చేస్తున్నామని, అయితే అది అంత సులభం కాదని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరికి 10కిగానీ ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 8 నుంచి విమానాలను తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ వివరాలను గురువారం ఇండిగో సంస్థ డీజీసీఏకు అందించింది. ఇండిగో విమానాల గందరగోళంపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు గురువారం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అతి త్వరగా విమానాలను సాధారణ స్థితికి చేర్చాలని, ఛార్జీలను పెంచే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

# కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం పైన మాత్రమే దృష్టి

**అచ్యుతాపురం, పెన్ సత్తా, డిసెంబర్ 04:** వైసీపీ నాయకుల విమర్శలు హద్దుమీరి పోతున్నాయి అని, పేర్ని నాని హెలికాప్టర్ పడిపోవాలి, తుఫాన్ లు రావాలి అంటూ శాపనార్థాలు పెడుతున్నారని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ విమర్శించారు. గురువారం విజయ్ కుమార్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి ని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయకపోగా
కూల్చివేతలు మాత్రం గత అయిదు సంవత్సరాలు బాగా చేశారని ఏద్దేవా చేశారు. కక్ష సాధింపులు లేవు కూటమి ప్రభుత్వం హయంలో వైయస్ భారతి, పేర్ని నాని భార్య తో సహా మహిళలు కి గౌరవం ఇస్తున్నాము అన్నారు. ప్రజలకు పని చేసి ప్రభుత్వం లోకి రావాలి అని కోరు కోవాలిగాని, శాపనార్థాలు పెట్టీ కాదని సుందరపు అన్నారు. పేర్ని నాని కుటుంబంలో ఇబ్బంది చూసుకోండి, మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి అని, ఇప్పటికే మిమల్ని 11 కి మాత్రమే పరిమితం అయ్యారు అని హెచ్చరించారు. అంబటి రాంబాబు వివరణలు అన్ని అయిపోయాయి అని ఇప్పుడు ఏమి మాట్లాడాలో తెలియక ఏది పడితే అది మాట్లాడుతున్నారు అని, జాగ్రత్తగా మాట్లాడితే బాగుటుంది అన్నారు. మంత్రి పదవుల్లో పని చేసిన వ్యక్తులు హుందాగా ప్రవర్తించాలి, మాట్లాడాలి అన్నారు. మీ ప్రవర్తనకు 2024 ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా మీరు ఏమి నేర్చుకున్నారు అని ప్రశ్నించారు. అపోజిషన్ పార్టీ గా అసెంబ్లీ కి రావాలి, అసెంబ్లీ లో మైక్ ఇవ్వరు అని తప్పుడు ఆరోపణలు చేస్తారు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గతంలో 151 ఇచ్చి ప్రజలు అందలం ఎక్కించారు, అదే ప్రజలు ఇప్పుడు కేవలం 11 సీట్లు ఇచ్చారు అది అర్థం చేసుకుని నాయకులు ప్రవర్తించాలన్నారు.
రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ కూలిపోయింది అని ఇలా మాట్లాడటం తప్పు, మీ శాపనార్థాలకి చింతకాయలు రాలవు. ఆరోపణలు సహజం వాటిలో నిజాలు ప్రజలు చూస్తారు. గూగుల్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్నది, వారు బెస్ట్ సిటీ గా వైజాగ్ నీ సెలెక్ట్ చేసుకున్నారు. బొత్స సత్యనారాయణ ని మేము గౌరవిస్తాం, అలాగే మీరు కూడా గౌరవించండి అన్నారు. గోదావరి జిల్లా లను రైస్ బౌల్ ఆఫ్ ఇండియా అంటారు, పవన్ కళ్యాణ్ పాజిటివ్ ఉదేశ్యంతో ఆమాట అన్నారని, తెలంగాణ ప్రజలు తప్పుగా తీసుకో కూడదు అని విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.




# విశాఖ చేరుకున్న మంత్రి లోకేష్ స్వాగతం పలికిన నాయకులు



**విశాఖపట్నం, పెన్ సత్తా, డిసెంబర్ 04:** మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికిన ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు బండారు సత్యనారాయణ మూర్తి, దాడి వీరబద్రర్రావు, నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్.
అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగిన మంత్రి. విశాఖ నుంచి రోడ్డు మార్గంలో పార్వతీపురం, మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామానికి వెళ్లనున్న మంత్రి లోకేష్. సాయంత్రం భామిని గ్రామంలో పాలకొండ నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తలతో సమావేశం కానున్న మంత్రి. అనంతరం పాలకొండ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో సమన్వయ సమావేశంలో పాల్గొననున్న మంత్రి లోకేష్.

# అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి యార్లగడ్డ



## రూ. 90 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**గన్నవరం, పెన్ సత్తా, డిసెంబర్ 04:** గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లోని అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో రూ. 90 లక్షలతో కొత్తగా నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను గురువారం ఉదయం యార్లగడ్డ ప్రారంభించారు. గ్రామం లోని జాతీయ రహదారి నుండి సీబీఎస్సీ చర్చి వరకు ఎనర్జీ ఎస్ నిధులు రూ. 40 లక్షలు, గ్రామ పంచాయతీ రూ. 25 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డును, ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ నిధులు రూ. 10 లక్షలు మండల పరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ అధ్వాన్నంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ఆర్ ఙ్జీఎస్ నిధులు తో గ్రామాల్లో అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ సర్నాల గంగారత్నం, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, టిడిపి నాయకులు బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, కోనేరు నాని, పోలిశెట్టి రమణ, పరుచూరి నరేష్, కొలకలూరి కుమార్, జనసేన నాయకులు అల్లిన మహేష్, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధ్యక్ష, కార్యదర్శుల నియామకాలు



**అనకాపల్లి, పెన్ సత్తా, డిసెంబర్ 04:** జీవీఎంసీ 84 వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల పార్టీ నూతన అధ్యక్షులు, కార్యదర్శుల నియామకాలు. గురువారం పార్టీ కార్యాలయంలో 84 వార్డు నూతన అధ్యక్షుడు కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పార్టీ విభాగాల అధ్యక్షుల్ని, కార్యదర్శిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారత్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, రాబోయే కాలంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారులకు వస్తుందని ఆయన తెలియజేశారు. 84 వార్డ్ వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ మాధురి నాయుడు, సెక్రెటరీగా వానపల్లి గంగాధర్, ఎస్సీ భాగం అధ్యక్షులుగా కోనేటి అప్పలరాజు, యువజన విభాగం అధ్యక్షులుగా నెట్టిన రామచంద్రరావు, బిసి సెల్ అధ్యక్షులుగా కొత్తపల్లి సత్తిబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలుగా గొర్ల లక్ష్మి, రైతు విభాగం అధ్యక్షులుగా ఇండిగా నాగు, సోషల్ మీడియా అధ్యక్షులుగా, పూడి సుధీర్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఆవుపాటి మల్లేష్, ఈ కార్యక్రమంలో. వైఎస్ఆర్సిపి పట్న అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పెద్ది శెట్టి గోవిందు, మలసాలకిషోర్, పార్టీ కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనంకు శంకుస్థాపన చేసి సుందరపు





**మునగపాక, పెన్ సత్తా, డిసెంబర్ 04:** మండలం లోని కాకరాపల్లి గ్రామంలో పంచాయతీ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పాల్గొని భవనం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలు కళ్ళల్లో ఆనందం చూడడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందిని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, సిసి డ్రైన్లు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో గుంతల రోడ్ల వలన ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో, మన ప్రభుత్వ వచ్చాక రోడ్లన్నీ పూర్తి చేయడం ద్వారా ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. కార్మికులు, రైతులు అందరికీ ప్రభుత్వ పనితీరు పై చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అరాచకాల మధ్య రాష్ట్రం దివాలా అయ్యింది అన్న సంగతి ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు కి తెలుసు అని, ఇప్పుడు రాష్ట్రంలో పెట్టు బడులు అధికంగా వస్తున్నాయి అని, వీటివలన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం సంతోషంచ దగ్గ విషయం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తవడం, రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం వేగవంతం అవడం రాష్టం అభివృద్ధి కి శుభ సూచికం అన్నారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాస రావు, టెక్కలి పరశు రాం, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, కాకరపల్లి సర్పంచ్ కొల్లి ముసలి నాయుడు, కాకర్ల రాజు, ఎల్లా వెంకట్, ఎంపీటీసీ ఎల్లా శిరీష, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్



**అనకాపల్లి, పెన్ సత్తా, డిసెంబర్ 04:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరాల, పర్యావరణ %డ% అటవీ శాఖ, సైన్స్ %డ% సాంకేతిక శాఖ మాత్యులు కొణిదెల పవన్ కల్యాణ్ చిత్తూరు జిల్లా నుండి వర్చువల్ గా 77 డిడిఓ కార్యాలయాలను ప్రారంభించారు. గురువారం ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కొత్తూరు నందు ఏర్పాటు చేసిన డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయంను కలెక్టర్
విజయ కృష్ణన్ ప్రజా ప్రతినిధులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు, చైర్మన్ మళ్ల సురేంద్ర తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ముఖ్య
కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నం పి.నారాయణ మూర్తి, పథక సంచాలకులు, డిడబ్ల్యుఎంఏ అనకాపల్లి పూర్ణిమాదేవి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, అనకాపల్లి ఈ సందీప్, డివిజన్ పరిధిలో గల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్

**విశాఖపట్నం, పెన్ సత్తా, డిసెంబర్ 04:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వ వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా గ్రీన్ సిటీ స్కూల ప్రిన్సిపల్ పి సుశీల పర్యవేక్షణలో గుండి యశోద కనకరాజు కుమార్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్ మారుతి హరీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో భాగం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకిరామ్, గైడ్ కెప్టెన్ ఎం భవాని, జి సౌజన్య, పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ బి రంజిత్ కుమార్, కాటన్ గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేశం కోసం, హిందూ ధర్మం కోసం జొన్నాదుల బాలాజీ కఠోర దీక్ష



**గుంటూరు, పెన్ సత్తా, డిసెంబర్ 04:**సనాతన ధర్మ పరి రక్షణ కోసం, ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనే మహోత్తర ఆశయంతో మంగళగిరికి చెందిన జొన్నాదుల బాలాజీ కఠోర దీక్షకు నడుం కట్టారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో హిందూ ధర్మం కోసం, దేశం కోసం ఉపవాస దీక్షను చేపట్టారు. గుంటూరు జిల్లా మంగళగిరి వాస్తవ్యులైన జొన్నాధుల బాలాజీ నాల్గొసారి చేపట్టిన ఉపవాస దీక్ష గురువారం గుంటూరు ఆర్. అగ్రహారంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గురువు పరాశరం కేశవాచార్యులు ఆధ్వర్యంలో స్వీకరించారు. ఈ దీక్ష 41 రోజుల పాటు కొనసాగనుంది. హిందూ ధర్మ పరి రక్షణే ధ్యేయం. ఎటు వంటి ఘన పదార్థాలు స్వీకరించకుండా, కేవలం కొబ్బరి నీరు, నిమ్మ రసం మాత్రమే సేవిస్తూ 41 రోజులు ఉపవాసం చేస్తున్నానని బాలాజీ తెలిపారు. 2024 లో తొలిసారిగా దసరా నవరాత్రుల సందర్భంగా 9 రోజులు, కార్తీక మాసంలో 21 రోజులు, వైశాఖ మాసంలో 27 రోజుల దీక్షను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 41 రోజుల దీక్షకు శ్రీకారం చుట్టటానికి గల కారణం సనాతన ధర్మాన్ని కాపాడటం కోసమేనని బాలాజీ వ్యాఖ్యనించారు. ధర్మం కోసం దేనికైనా సిద్ధం అనే నినాదంతో ప్రతి ఒక్కరిలో మంచి పెరగాలని, ధర్మ మార్గంలో అందరూ నడవాలని ఆకాంక్షిస్తూ దీక్ష చేస్తున్నానన్నారు.

పవన్ కళ్యాణే స్ఫూర్తి:

దిగజారిపోతున్న ధర్మాన్ని నిలబెట్టే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని, ఆయన ఆశీస్సులతో ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు జొన్నాదుల బాలాజీ చెబుతున్నారు. హిందూ ధర్మ పరి రక్షణకు కృషి చేస్తున్న ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకుంటున్నానన్నారు. దేశంలో జరుగుతున్న దుష్ఫలితాలు తిప్పి కొడుతూ, పొరుగు దేశాలతో శత్రుత్వం లేకుండా ఉండేందుకు ఈ దీక్ష ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ ఉపవాస దీక్షకు ప్రజల నుండి మద్దతు మరియు ఆశీస్సులు కోరుతున్నట్లు బాలాజీ తెలిపారు. ఉపవాసం చేస్తే, భగవంతునికి దగ్గరగా ఉండగలము అనేది ప్రతి మతంలోనూ ఆచారంగా కొనసాగుతుంది. కానీ అదే ఉపవాసం దేశం కోసం చేస్తే, దేశంలోని ప్రజలందరూ బాగుంటారు అనే సత్సంకల్పంతో ఈ ఉపవాస దీక్షను ప్రారంభించినట్లు బాలాజీ చెబుతున్నారు.

# సంకేతిక పాలిటెక్నిక్ వార్షికోత్సవ పోస్టర్ విడుదల




**విశాఖపట్నం, పెన్ సత్తా, డిసెంబర్ 04:**సంకేతిక పాలిటెక్నిక్ కళాశాల %ళి%ఎస్పీవీపీ%రి% ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పోస్టర్ ను అధికారికంగా నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. రామ కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో భాగంగా మూడు విభాగాల్లో నిర్వహించనున్న టెక్నికల్, స్పోర్ట్స్ మరియు కల్చరల్ ఈ వెంట్స్‌ను నిర్వహించనున్నామని అందుకు సంబంధించిన పోస్టర్‌ను నేడు ఆవిష్కరించారు. టెక్నికల్ ఎక్స్‌పోలో భాగంగా పోస్టర్ ప్రెజెంటేషన్, పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ విభాగంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. అదనంగా, మహిళా విద్యార్థుల కోసం త్రోబాల్, కబడ్డీ పోటీలను కూడా ఏర్పాటు చేశారు. కల్చరల్ విభాగంలో సోలో, గ్రూప్ డ్యాన్స్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అన్ని పాలిటెక్నిక్ కళాశాలలను సాధారం ఆహ్వానించారు. ఈ నెల 15 వ తేదీ నుండి, 20 వ తేదీ వరకు ఎంట్రీ-లెవెల్ పోటీలను నిర్వహించనున్నారాని తెలియజేసారు.

అలాగే, పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆళ్వార్ దాస్ టోర్నమెంట్‌ను కూడా నిర్వహించనున్నారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, త్రోబాల్ పోటీలను నిర్వహించనున్నారు. వీరి కోసం డిసెంబర్ 15 వ తేదీన సైన్స్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆళ్వార్ దాస్ గ్రూప్ సెక్రటరీ %a% కరెస్పాండంట్ డాక్టర్. ఎస్. వి. హెచ్. రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్ దాస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ పోస్టర్ లాంచ్ కార్యక్రమానికి సాంకేతిక టెక్నికల్ క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మధు భాట్, అకడమిక్ డైరెక్టర్ వి. శివరాం ప్రసాద్, సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. శ్రీరామకృష్ణ, చీఫ్ అడ్మిషన్స్ ఆఫీసర్ రవి తేజ, ఎ .ఒ ఏ. నాగేశ్వరరావు, సాంకేతిక పాలిటెక్నిక్ వివిధ విభాగాధిపతులు, బోధనా బోధనేత సిబ్బంది స్టూడెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# చలనచిత్ర పరిశ్రమతో నాకు ప్రత్యేక మైన అనుబంధం ఉంది పంచకర్ల





పరవాడలో ఘంటసాల జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ, పెన్ సత్తా, డిసెంబర్ 04:** చలనచిత్ర పరిశ్రమతో తనకు ప్రత్యేక మైన అనుబంధం ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలిపారు. గురువారం పరవాడ సంత బయలు వద్ద ఘంటసాల వెంకటేశ్వర రావు 103 వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఘంటసాల శిలా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఘంటసాల కుటుంబంతో తనకు ప్రత్యేక మైన అనుబంధం ఉందన్నారు. ఘంటసాల పాడిన పాటలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయక మైన కొనియాడారు. ఈ పాటలు భావితరాలకు ఆదర్శంగా నిలిచాయి అన్నారు. చలనచిత్ర పరిశ్రమకు ఘంటసాల ఎనలేని సేవలందించారు అన్నారు. ఘంటసాల అంటే తనకు ఎంతో ఇష్టమైన గాయకులు అన్నారు. వచ్చే ఏడాది పరవాడలో ఘంటసాల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆయన పూర్తిగా సహకరిస్తారు అన్నారు. ఘంటసాల కుమారులు రత్నకుమార్, విజయ్ కుమార్ తో ఎమ్మెల్యే రమేష్ బాబుకు ప్రత్యేక మైన అనుబంధం ఉందన్నారు. అనంతరం 25 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురుపు అప్పల నాయుడు, ఘంటసాల కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు పరవాడ జగదీశ్వరరావు తదితరులు చేతుల మీదుగా ఎమ్మెల్యే రమేష్ బాబుకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పయిల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పిటిసి పిఎస్ రాజు, జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాదు, మాజీ జడ్పిటిసి పయిల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చుక్కరాము నాయుడు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, పి బోనంగి ఉపసర్పంచ్ గోంతిన రాము, మాజి టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, పయిల రామచంద్ర రావు, రెడ్డి శ్రీనివాసరావు, కూంద్రపు సోము నాయుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వెన్నెల నరసింగరావు, మాజీ సర్పంచ్ బొండా తాతారావు, 79 వ వార్డు అధ్యక్షులు పిల్లా శివకృష్ణ, పోతల అప్పలనాయుడు, అసోసియేషన్ సభ్యులు తేలు రమణాజీ, సబ్బవరపు పైడం నాయుడు, బొడ్డ అప్పారావు, రెడ్డి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ప్రకృతి రైతుల పంటల మేళా







- ప్రతి ఒక్కరూ ఆర్గానిక్ పంటల్ని ఆరగించాలి.
- పివిఎన్ మాధవ్, రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ.

**విశాఖపట్నం, పెన్ సత్తా, డిసెంబర్ 04:**

అత్యంత వైభవంగా ప్రకృతి రైతుల పంటల మేళా ప్రారంభం అయింది అని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రకృతి పంటల మేళాను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్ లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, అగ్రి డిఎన్ఎ వెంచర్స్ సంస్థల నేతృత్వంలో నిర్వహిస్తున్న మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర మైన ప్రకృతి ఆధారంగా పండిన పంటలను ఆహారంగా తీసుకుందాం అని కోరారు. నగరాన్ని మిద్దె తోటల నగరంగా తీర్చి దిద్దడం మన బాధ్యత అని వివరించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. ఆర్గానిక్ పంటలతోనె ఆరోగ్యం సాధ్యం అని వివరించారు. రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం కోసం రైతులతో కలిసి పని చేయడం జరుగుతుంది అని వివరించారు. ఈ మేళా లో భాగంగా ఏర్పాటు చేసిన థింసా నృత్యం, కట్టె గానుగ, బుద్ధుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగనూరు ఆవులు, కుమ్మరి సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయన, జివిఎంసి అడిషనల్ కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘం జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రకృతి రైతులు పిఎల్ఎన్ రాజు, ఎన్ నరేంద్ర, రిషి, మేంగో మేన్ అప్పాజీ తదితర ప్రకృతి రైతులు పాల్గొన్నారు.








# ఫార్మా కంపెనీలు, ప్రజాప్రతినిధులతో జరగాల్సిన సమావేశం వాయిదా

**పరవాడ, పెన్ సత్తా, డిసెంబర్ 04:** మండలంలో గల ఫార్మా పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం వలన నష్టపోతున్న స్థానిక ప్రజల సమస్య పై, నిర్వాసిత నిరుద్యోగుల సమస్యల పైన,

ఫార్మా కంపెనీలు, ప్రజా ప్రతినిధులతో జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈ విషయ మై వివరాలు తెలియజేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఫార్మా కంపెనీల వ్యర్థాల వలన జీవనోపాధి కోల్పోయిన మత్స్య కార్మికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు, స్థానికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయుట కై డిసెంబర్ 6 న జరగవలసిన ఫార్మ కంపెనీల ప్రతినిధులతో ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మిగతా జిల్లా అధికారులతో ఫార్మా సిటీలో జరగవలసిన సమావేశం వాయిదా వేయడం జరిగింది అన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అందుబాటులో లేకపోవడం వల్ల సమావేశం వాయిదా వేయడం జరిగింది. తదుపరి సమావేశం ఈ నెల లోనే ఎంపీ అందుబాటు లోకి వచ్చిన వెంటనే ఫార్మా కంపెనీ, ప్రతినిధులతో సమావేశం తొందరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని దాని వివరాలు తదుపరి తెలియపరుస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు, పరవాడ మండల తెలుగుదేశం అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, ఉమ్మడి విశాఖ రూరల్ జనసేన కార్యదర్శి



బుగిడి రామ గోవింద రావు, మండల ప్రధానకార్యదర్శి కరణం నరసింగరావు, మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు, నాయకులు పెదిశెట్టి సత్యారావు, రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శీతలదుర్గ అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

**అనకాపల్లి, పెన్ సత్తా, డిసెంబర్ 04:**గవరపాలెం శతకంపట్టు లో వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం పౌర్ణమి గురువారం సందర్భంగా శీతలదుర్గ గా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. కనక దుర్గ అమ్మవారు ఆలయం వద్ద కలశ జ్యోతి ప్రదర్శన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శాశ్వత చైర్మన్ కాంద్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ చైర్మన్ బీమరశెట్టి వరహా నూకరాజు, కార్యవర్గం సభ్యులు గౌరీ పరమేశ్వర కమిటీ సభ్యులు, మరిడిమాంబ అమ్మవారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# భూ సార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వినియోగం పై శిక్షణ కార్యక్రమం







**కసింకోట, పెన్ సత్తా, డిసెంబర్ 04:** మండలం, తాళ్లపాలెం గ్రామంలో, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూ సార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి. రామకృష్ణ మాట్లాడుతూ భూ సార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదే విధంగా భూ సార పరీక్ష చేయించు కోవడం వలన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ఎరువులు ఏ విధంగా వేయాలో తెలుస్తుంది అన్నారు. అదే విధంగా భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా భూమిలో పోషకాలు విలువ తెలుస్తుంది అన్నారు. ఈ భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా పశువులు గెత్తం, పచ్చిరొట్ట ఎరువులు వంటి ఎరువులు ఏ విధముగా ఎయ్యాలో తెలిపారు. భూ సార పరీక్ష చేయించు కోవడం వలన భూములో ఉన్న పోషకాలు విలువలు తెలిస్తాయని తెలిపారు. మనిషికి రక్త పరీక్ష ఎంత అవసరమో భూ మికి భూ సార పరీక్ష అంతా అవసరమని తెలిపారు. భూ సార పరీక్ష ఆధారంగా ఎరువులు సమపాళ్లలో వేసుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్క రైతు కూడా భూ సార పరీక్ష చేయించు కోవాలని తెలిపారు. భూ సార పరీక్ష ప్రతి రైతు, రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా

రైతు లు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించి, వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువుల యా జమాన్యం చేపడితే మేలైన దిగుబడులు పొంద వచ్చని తెలిపారు. అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రీ సత్యనారాయణ మాట్లాడుతూ భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయడం చాలా మంచిదని రైతు సోదరులకు తెలిపారు. రైతులందరూ కూడా భూ సార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. తాళ్లపాలెం గ్రామ ఉద్య వన సహాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోతలు పూర్తయిన వెంటనే భూ సార పరీక్షలు ప్రారం భమవుతాయన్నారు. భూ సార పరీక్ష ఉపయోగాలు గురించి కూడా రైతులకు వివరించారు, వ్యవసాయ శాఖ ద్వారా మినుములు, పెసలు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందని మీ సమీప రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లింగల్ రమేష్ ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్, గల్లా రాజు బిజెపి సీనియర్ లీడర్, చిన్ని కోటేశ్వరరావు, ఉత్తమ రైతు, రైతులు, రైతు సోదరీమణులు పాల్గొన్నారు.

# సిఐటియు మహా సభలకు ఛలో విశాఖ విజయవంతం చేయండి



**నక్కపల్లి, పెన్ సత్తా డిసెంబర్ 04 :** విశాఖపట్నం లో జరిగే 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి మానబాల రాజేష్ పిలుపునిచ్చారు. సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను నక్కపల్లి సిఐటియు కార్యాలయం వద్ద గురువారం సి ఐ టి యు సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి విశాఖపట్నంలో ఈ మహాసభలు చారిత్రాత్మకంగా జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో కార్మిక సమస్యల పైన నిత్యం అలుపెరుగని పోరాటాలు, కార్మిక సమస్యలపై పోరాడుతున్న కార్మికులకు అండదండగా సిఐటియు నిలుస్తుందని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. విశాఖ లో జరిగే ఈ మహాసభలకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. స్టీల్ ప్లాంట్, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో పెద్ద ఎత్తున చర్చ జరగబోతోందని అన్నారు. కార్మిక వర్గం అంతా ఈ మహాసభలు జయప్రదం చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసరపు నాగేశ్వరరావు, బర్నికాన రాము, గునుపల్లి సింహాద్రి, చొప్పా శ్రీనుదుర్గ, కొర్ర సంతోష్, రాజు ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం 3.0 కి పాఠశాల లు సిద్ధం





**నక్కపల్లి, పెన్ సత్తా, డిసెంబర్ 04:**తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.0 కి మండలంలో పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖాధికారి కె నరేష్ గురువారం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 76ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఈ సమావేశాలు జరుగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకూ జరుగుతుందన్నారు.

దాతలు,తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు ,ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులచే సృజనాత్మకంగా తయారు చేయించిన వివిధ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వీటన్నిటిని తల్లిదండ్రులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పదవ తరగతిలో వందరోజుల ప్రణాళికలపై తల్లిదండ్రులకు వివరించనున్నారని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులుతో కలిసి భోజనం చేస్తారన్నారు .ఈ సమావేశాల కోసం అన్నిపాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

# అనకాపల్లి,అచ్చుతాపురం రోడ్డు నిర్మాణం పై అధికారులతో సమీక్ష






**అచ్యుతాపురం, పెన్ సత్తా, డిసెంబర్ 04:** మండలంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణం పై ఆర్ అండ్ బి సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించు కోవాలన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనుల పై ఆరా తీశారు. తదుపరి సమావేశానికి డిజిటల్ గా రోడ్డు నిర్మాణ పనులు, మొత్తం రోడ్డు ఏ విధంగా ఉండబోతోందనేది చూపించే విధంగా టెక్నాలజీని ఉపయోగించి తయారు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందించిన పనుల పై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రతీ సర్కిల్ పరిధిలో కూడా నేర నియంత్రణ, ప్రమాదాల నివారణలపై ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపారు. ప్రస్తుతం అచ్యుతాపురంలో అండర్ గ్రౌండ్ ఎలాక్ట్రికల్ లైన్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డి ఆర్ ల విషయంలో ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి, ఎంత వీలుంటే అంత వేగంగా వాటిని పూర్తి చేసి, భూములిచ్చిన వారికి అందజేయలన్నారు. అలాగే ప్రజలకు అవసరమైన రెవెన్యూ సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే డివిజనల్ అభివృద్ధి అధికారి(డిడిఓ) కార్యాలయ ప్రారంభం

● జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి, పెన్ సత్తా, డిసెంబర్ 04:**గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే డివిజనల్ అభివృద్ధి అధికారి(డిడిఓ) కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో వివిధ జిల్లాలలోని 77 డిడిఓ కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయిజిల్లా పుట్టపర్తికి సంబంధించి కొత్తచెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి(డిడిఓ) కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం వర్చువల్ ప్రారంభించగా, ఇందుకు సంబంధించిన శిలాఫలకాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. అలాగే నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్చువల్ వీసీని అధికారులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ప్రజలకు సేవలు అందించడానికి, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇవిఎంతగానోఉపయోగపడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు

● కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారు
● ఏఐసిసి అబ్జర్వర్ అజయ్ సింగ్



**పుట్టపర్తి, పెన్ సత్తా, డిసెంబర్ 04::** ఎన్డీయే హయాంలో దేశం అన్నివిధాలా వెనుక పడిపోయిందని ఏఐసీసీ అబ్జర్వర్ అజయ్ సింగ్ తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు తులసిరెడ్డి, కమలమ్మ, జిల్లా అధ్యక్షుడు ఎం.హెచ్ ఇనాయతుల్లా లతో కలిసి ఆయన ఏడు నియోజకవర్గాల కు సంబంధించి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్ సింగ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో నిత్యావసర వస్తువులతో పాటు సామాన్యులపై అనేక భారాలు మోపారని తెలిపారు. ప్రతి వస్తువు కొనుగోలు పై సుదీర్ఘ కాలం జీఎస్టీ ద్వారా జనాలను దోచుకోని కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ముందు సంస్కరణ పేరిట మభ్య పెట్టేందుకు చూశారని తెలిపారు. గడచిన ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చుతోందని తెలిపారు. ఎన్డీయే వైఫల్యాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారు

## ఇంటి పన్నులపై అవగాహన కల్పించచడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

చైర్మన్ డీఈ రమేష్




**హిందూపురం, పెన్ సత్తా, డిసెంబర్ 04:**మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను మరియు నీటి పన్ను ల గురించి ప్రజల్లో అవగాహన కోసం ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేశారు. గురువారం ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ డీ ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇంటి పన్నులు పెరుగుతున్నాయని అవాస్తవాలను విని ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని, ఈరోజు నుండి ఏడు రోజులపాటు ఇంటి పన్నుల గురించి అవగాహన కల్పించచడానికి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేసినాము. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పన్నులు పెంచలేదని, జి.ఐ.ఎస్ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం) సర్వే ద్వారా పన్నులను సరిచేస్తున్నామని, పన్ను చెల్లింపు దారులకు ఏవైనా సందేహాలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్లో అధికారులులను అడిగి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని తెలియజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, నాగేంద్రమ్మ, ఆర్.ఓ. విజయభారతి, ఆర్ఐ షావలి, సచివాలయం సిబ్బంది మరియు పన్ను చెల్లింపు దారులు పాల్గొన్నారు.

# 5 వేల కిలోమీటర్ల పాదయాత్రకు అంతా సిద్ధం

అది మామూలు ఓటమి కాదు. గెలుపు కూడా అంతే రీసౌండ్ చేయాలి. కమ్ బ్యాక్ ఆ ఓటమిని మరిపించేలా ఉండాలి. బౌన్స్ బ్యాక్ హిస్టరీని రిపీట్ చేయాలి. ఇదే ఎజెండాతో ఉన్నారట వైసీపీ అధినేత జగన్. మళ్లీ పవర్‌లోకి వచ్చి సత్తా చాటాలని స్కెచ్ వేస్తోన్న ఫ్యాన్ పార్టీ అధినేత..టూ ఇయర్స్ ప్లాన్‌ను రెడీ చేసి పెట్టుకున్నారట. ఎన్నికలకు ముందు రెండేళు జనంలోనే ఉండేలా షెడ్యూల్ ప్రిపేర్ చేసి పెట్టుకున్నారట. ముందు జిల్లాల టూర్, ఆ తర్వాత పాదయాత్రతో ప్రజాక్షేత్రంలోనే గడిపేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారట. ఇంతకు జగన్ ప్లానేంటి? అధినేత పాదయాత్ర వైసీపీని తిరిగి పవర్‌లోకి తెస్తుందా?సైలెంట్‌గానే ఉన్నారు. అప్పుడప్పుడు సమయం సందర్భం చూసి మాట్లాడుతున్నారు. అలా అని తమ అధినేత లైట్ తీసుకోలేదంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. 2029లో ఫ్యాన్ స్పీడును తట్టుకోవడం ఎవరి తరం కాదని..మళ్లీ అదే స్థాయిలో తిరిగి పవర్‌లోకి వస్తామని ధీమాగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీని సెట్‌రైట్ చేసే పనిలో ఉన్నారట వైసీపీ అధినేత జగన్. ముందుగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మారుస్తూ..పనిచేస్తూ వారికి దిశానిర్దేశం చేస్తూ..తాను గ్రౌండ్‌లోకి దిగే నాటికి అంతా సిద్ధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట.న్యూఇయర్‌లో సరికొత్తగా..అంటే కూటమి రెండేళ్ల పాలన పూర్తయ్యే నాటికి జగన్ దూకుడు పెంచుతారని అంటున్నారు. వచ్చే ఏడాది సమ్మర్‌లో మొదట జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట జగన్. అంతలోపే అన్ని నియోజకవర్గాలకు ఇంచార్జ్‌ల నియామకం పూర్తి..సమన్వయకర్తలను యాక్టీవ్ చేయడంతో పాటు..పోరుబాటతో నిత్యం ప్రజల్లో ఉండేలా వ్యూహరచన రెడీ చేసి పెట్టారట. జిల్లాల టూర్ అయిపోగానే..పాదయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారట జగన్.ఈ 15 నెలల కాలంలో వైసీపీ పెద్దగా ఆందోళన కార్యక్రమాలేం చేపట్టలేదు. ఓటమి నుంచి తేరుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ తర్వాత




కూటమి ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిద్దామంటే నేతలను కేసులు వెంటాడాయి. చాలా నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేరు. క్యాడర్ నైరాశ్యంలో ఉంది. ఇంకో రెండు మూడు నెలలు అయితే అందరూ రంగంలోకి దిగుతారని..ఆ తర్వాత అధినేత ఫీల్డ్‌లోనే ఉంటారని అంటున్నారు.మరోసారి పాదయాత్రకు సిద్ధమవుతున్నారట జగన్. 2019 ఎన్నికలకు ముందు దాదాపు 3వేల 650 కిలోమీటర్లు పాదయాత్ర చేసి 151 సీట్లతో అధికారాన్ని చేపట్టిన జగన్..మళ్లీ అధికారంలోకి రావాలంటే పాదయాత్ర ఒక్కటే మార్గంగా భావిస్తున్నారట. తెలుగు రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన ప్రతి నాయకుడు తదుపరి ఎన్నికల్లో గెలుస్తున్నారనే సెంటిమెంట్ కూడా జగన్‌ను రెండోసారి పాదయాత్ర చేసేలా ఉసిగొల్పుతోందని అంటున్నారు. ఈసారి దాదాపు 5వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయాలని భావిస్తున్న జగన్..ఇప్పటి నుంచి పాదయాత్ర ఏర్పాట్లు, రూట్ మ్యాప్‌పై దృష్టి పెట్టారని టాక్. 2029 ఎన్నికల వరకు జనంలోనే ఉండాలనుకుంటున్న జగన్..అదును చూసి అతిపెద్ద అస్త్రంతో రంగంలోకి దిగుతారని అంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు రెండేళ్ల ముందు పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయట. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర మాత్రమే అయింది. మరో ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర స్టార్ట్ చేసి ఎన్నికల నోటిఫికేషన్ వరకు జనంలోనే ఉండాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయించారని అంటున్నారు.సీఎం అయిన తర్వాత ప్రజలతో గ్యాప్ పెరిగిందని..2024లో అధికారం కోల్పోవడానికి అది కూడా ఓ కారణంగా చెబుతున్నారు. సాధారణ జనానికే కాదు..ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా తగిన సమయం ఇచ్చే వారు కాదన్న ప్రచారం జనంలోకి బలంగా వెళ్లింది. అప్పటి ప్రతిపక్షం కూడా ఇదే అంశాన్ని ఎక్కువగా ప్రచారం చేసింది. అయితే ఈ ప్రచారానికి చెక్ పెట్టాలన్న ఆలోచనతో ఉన్న జగన్.. తానెప్పుడూ జనం మనిషినే అని నిరూపించుకోవాలని భావిస్తున్నారట. అందుకే 2.0 పాదయాత్రను బిగ్ స్కేల్‌లో ప్లాన్ చేస్తున్నారట. రాష్ట్రంలోని ప్రతి జిల్లా.. ప్రతి మండలం టచ్ చేసేలా మొత్తం 175 నియోజకవర్గాలు కవర్ చేసేలా పాదయాత్రను డిజైన్ చేయాలని జగన్ పార్టీ నేతలను ఆదేశించినట్లు ఇన్‌సైడ్ టాక్. జగన్ 2 ఇయర్స్ ప్లాన్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో..పాదయాత్ర ఆయనను తిరిగి పవర్‌లోకి తీసుకొస్తుందో లేదో చూడాలి.

# హైదరాబాద్ ప్రైవేట్ రాకెట్ ప్రత్యేకతలేంటి?

'ఓపెనింగ్ స్పేస్ ఫర్ ఆల్ (అంతరిక్షంలో అందరికీ అవకాశం)"ఈ నినాదంతో స్థాపించిన హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రాకెట్‌ను తయారు చేసింది. ఇది భారతదేశపు తొలి వాణిజ్య ఆర్బిటాల్(భూకక్ష్య ) రాకెట్‌గా ప్రకటించింది.ఈ రాకెట్‌కు భారత అంతరిక్ష పితామహుడిగా పేరొందిన విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-1గా నామకరణం చేసింది.ఇప్పటివరకు రాకెట్లు అంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలోనే తయారయ్యేవి.అయితే, కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష సాంకేతికతలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడంతో విక్రమ్-1 రాకెట్‌ను తయారు చేసి ప్రయోగానికి సిద్ధమవుతోంది స్కైరూట్ ఏరో స్పేస్ కంపెనీ.ఉపగ్రహాల(శాటిలైట్స్)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లడంలో లాంచ్ వెహికల్స్‌దే కీలకపాత్ర.ఉపగ్రహాల బరువును బట్టి లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తుంటారు.ఇస్రో తరపున పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్(పీఎస్ఎల్వీ), జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్(జీఎస్ఎల్వీ) వంటి వాటిని ఉపయోగిస్తున్నారు.వీటిల్లో పీఎస్ఎల్వీకి సుమారు 1400 కిలోల బరువు వరకు మోసుకెళ్లే సామర్థ్యం ఉంది.

జీఎస్ఎల్వీకి సుమారు 4 వేల నుంచి 6 వేల కిలోల పేలోడ్ సామర్థ్యం ఉంది.స్పేస్ టెక్నాలజీలో ప్రైవేటు పెట్టుబడులు లేదా కంపెనీలకు అవకాశం కల్పించాలని జూన్ 2020లో కేంద్ర కేబినెట్ నిర్ణయించడంతో ఈ రంగంలో పెద్దసంఖ్యలో కంపెనీలు ఏర్పాటయ్యాయి.అప్పటికి రెండేళ్ల కిందటే 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ ప్రారంభించారు ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, భరత్ కుమార్ డాకా."ఆ సమయంలో పెద్దగా ఫండింగ్ లేదు. స్పేస్ టెక్నాలజీలో అంత ప్రతిభ లేదు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో లబ్ధి పొందాం" చెప్పారు పవన్ కుమార్.పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీతో పోల్చితే స్కైరూట్ అభివృద్ధి చేసిన విక్రమ్ -1 లాంచ్ వెహికల్ పే లోడ్ సామర్థ్యం చాలా తక్కువే.దీని పే లోడ్ సామర్థ్యం 500 కిలోలుగా ఉందని, ప్రాథమికంగా 350 కిలోల పే లోడ్ సామర్థ్యంతో ప్రయోగాలు చేపడతామని పవన్ కుమార్ చెప్పారు ."40 టన్నుల బరువు, 20 మీటర్ల ఎత్తుతో లాంచ్ వెహికల్ ఉంటుంది" అని చెప్పారు.భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల వరకు అంతరిక్షంలోకి వెళ్లగలదని స్కైరూట్ కంపెనీ చెబుతోంది.సెకనుకు 8 కిలోమీటర్ల వెలాసిటీతో శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగివుంది.1.7 మీటర్ల వ్యాసంతో 1200 కేఎన్ థ్రస్ట్ సామర్థ్యంతో లాంచ్ వెహికల్ తయారైంది.త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్ కారణంగా సాధారణ ఇంజిన్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ బరువుంటుంది. సాలిడ్ ఫ్యూయెల్ బూస్టర్స్, కార్బన్ కంపోజిట్ స్ట్రక్చర్ (కార్బన్ ఫైబర్‌తో తయారైనవి) కలిగివుంది.ఏరోస్పేస్ కంపెనీ 2022 నవంబర్ 18న సబ్ ఆర్బిటాల్(భూ ఉప కక్ష్య) లాంచ్ వెహికల్‌ను ప్రయోగించింది. దీనికి అప్పట్లో విక్రమ్-ఎస్‌గా నామకరణం చేశారు.ఇది భూమి ఉపరితలం నుంచి 80 కిలోమీటర్ల వరకు వెళ్లి భూ ఉపకక్ష్యను తాకింది. కానీ,




దీనికి శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం లేదు. "విక్రమ్- ఎస్ అనేది టెస్ట్ రాకెట్ మాత్రమే" అని పవన్ చెప్పారు.ఆ ప్రయోగం విజయవంతం కావడంతో విక్రమ్-1 లాంచ్ వెహికల్ చేపట్టి మూడేళ్లలోనే పూర్తి చేసినట్లుగా పవన్ కుమార్ చందన చెప్పారు ."భవిష్యత్తులో ప్రతి నెలా ఒక లాంచ్ వెహికల్ తయారు చేసి అందుబాటులోకి తీసుకురావాలనేది మా లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం 2023లో ఇండియన్ స్పేస్ పాలసీ తీసుకొచ్చింది.ప్రభుత్వేతర సంస్థలు కూడా అంతరిక్ష సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ పాలసీ ఎంతో కీలకంగా మారిందని ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ చెప్పారు."స్పేస్ పాలసీ స్కైరూట్ వంటి ఎన్నో సంస్థలకు మరింత చేయూతనిచ్చింది" అని ఆయన అన్నారు.ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్ స్పేస్) నిబంధనలకు లోబడి ప్రైవేటు సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది.మూడేళ్ల కిందట ఇన్ స్పేస్ ప్రారంభించడం వెనుక ఉద్దేశం.. ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవకాశం కల్పించాలన్నదే అని ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చెప్పారు.విక్రమ్ -2 లాంచ్ వెహికల్‌ను 2026లో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా భరత్ కుమార్ డాకా చెప్పారు.కంపెనీ చెబుతున్న వివరాల ప్రకారం, విక్రమ్-2 లాంచ్ వెహికల్ 900 కిలోల పేలోడ్ సామర్థ్యంతో తయారు చేస్తున్నట్లుగా ఉంది. ఇందుకు అడ్వాన్స్‌డ్ క్రయోజెనిక్ ఇంజిన్ తయారు చేస్తున్నట్లగా చెబుతోంది.భవిష్యత్తులో రీ యూజబుల్ లాంచ్ వెహికల్స్(రాకెట్స్) తయారు చేయాలనే ఆలోచన ఉన్నట్లుగా పవన్ చెప్పారు.ప్రపంచ దేశాలకు శాటిలైట్స్ లాంచ్ చేయడానికి రాకెట్ల అవసరం చాలా ఉందని, ఆ ఆలోచనతోనే లాంచ్ వెహికల్స్ తయారీకి స్కైరూట్ నిర్ణయించిందని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు రాకెట్ తయారీ కంపెనీలు పెద్దయెత్తున వస్తున్నాయి. అమెరికాలో స్పేస్-ఎక్స్ సహా వివిధ సంస్థలున్నాయి. రాకెట్స్ తయారు చేస్తున్నాయి. భారత్‌లో లాంచ్ వెహికల్స్‌ను ప్రైవేటు కంపెనీలు తీసుకురావడం కీలక మలుపుకానుంది.2015 నుంచి 2024 మధ్య 393 విదేశీ, మూడు స్వదేశీ కమర్షియల్ శాటిలైట్స్‌ను ఇస్రో ప్రయోగించింది. దీని ద్వారా 439 మిలియన్ యూఎస్ డాలర్ల ఆదాయం సమకూరింది.భారత స్పేస్ రంగంలో 2024లో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్డీఐ) అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దేశీయంగా ఇప్పటికే స్పేస్ టెక్నాలజీలో 300కుపైగా స్టారప్‌లు పనిచేస్తున్నాయని పవన్ గోయెంకా చెప్పారు.ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ డేటా ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 నాటికి 376 స్టార్టప్‌లు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి.ఒకే ఒక్క స్టార్టప్ ఉండగా , 2024 నాటికి 200 కంపెనీలు వచ్చాయని నిరుడు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రకటించింది.గ్లోబల్ స్పేస్ ఇండస్ట్రీలో భారత్ వాటా 2021లో రెండు శాతం (8.4 యూఎస్ బిలియన్ డాలర్లు)గా ఉంది.2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఎగుమతులు 11 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది.భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీల రాక అంతరిక్ష రంగాన్ని కచ్చితంగా సరికొత్త దిశగా తీసుకెళుతుందని సోమనాథ్ చెప్పారు.

# వైట్ టెర్రర్ షురూ...

ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుడు ఘటన తర్వాత భారత్ మరింత అప్రమత్తమైంది. ఈ పేలుడుతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కానీ, మన నిఘావర్గాలు అప్రమత్తం కావడంతో భారీ ముప్పు తప్పడంతోపాటు పెద్ద ఉగ్ర లింకులు బయటపడ్డాయి. ఈ ఘటన తర్వాత మన పోలీసులు, భద్రతా బలగాలు, ఇంటలిజెన్స్ సంస్థలు ఉగ్ర లింకులను కట్‌చేసే పనిలో పడ్డాయి. తాజాగా జమ్మూ కశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఉగ్రవాద కమాండ్లతో అనుబంధం ఉన్న డాక్టర్లను గుర్తించడానికి సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ అధికారులు కొత్తగా అన్వేషణలు చేస్తున్నారు. ముఖ్యంగా ఫరీదాబాద్ అల్‌ఫలా యూనివర్సిటీ డాక్టర్లను లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇటీవల అక్కడ 2,900 కిలోల అమ్మోనియం నైట్రేట్ పట్టుబడింది. వీరికి ప్రతిష్ఠాత్మక ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.ఒమర్ ఉన్ నబీ అనే వ్యక్తి అమ్మోనియం నైట్రేట్ కొంత మోతాదు తీసుకెళ్లి ఢిల్లీలో పేలుడు చర్య చేశాడు. అల్‌ఫలా యూనివర్సిటీలో ఉపాధ్యాయులు షాహిన్, అదిల్, ముజామిల్ నబీ వంటి డాక్టర్లు జైష్%-%ఎ%-%మహ్మద్‌తో అనుబంధం ఉన్నట్టు గుర్తించబడ్డారు. ఈ డాక్టర్లు మెడికల్ కాలేజీల్లో పనిచేస్తూ ఉగ్ర కార్యకలాపాలకు సహకరించారు.కశ్మీర్‌కు చెందిన విభిన్న వ్యక్తులు దుబాయ్ ద్వారా పాక్ వెళ్లి ఎంబిబిఎస్ పూర్తి చేసి, తిరిగి భారత శాఖలలో నెలకొన్న ప్రైవేట్ ఉపాధి అవకాశాల్లో చేరుతున్నారు. పాక్ ఎంబిబిఎస్ కోర్సులకు

గుర్తింపు ఇవ్వకపోతే కూడా, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ఢిల్లీలో 50 మంది పాక్ ఎంబీబిఎస్ డాక్టర్లు ఉన్నట్లు ప్రచారం.భారత ప్రభుత్వం ఉగ్రవాద రహిత పరిసరాల కోసం పాక్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన డాక్టర్లపై దృష్టి పెట్టింది. అల్ ఫలాహ్ యూనివర్సిటీపై విచారణలు కొనసాగుతున్న విషయం, అంతర్జాతీయ భద్రతా సాంఘిక వ్యవస్థలలో ప్రముఖంగా నిలబడింది. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన కీలక అంశంగా మారింది.ఈ పరిణామాలు భారతీయ భద్రతా వ్యవస్థపై తీవ్రమైన సవాళ్లను తిరిగి ఉంచుతున్నాయి. ఉగ్రవాద సంఘటనలు, పైగా విద్యా సంస్థలలో నుంచి ఉగ్రవాదం పెరిగిపోవడం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి

# ఫోర్ ఆర్ లు...

కేంద్ర ప్రభుత్వం కొత్త స్లోగన్ తీసుకొస్తోంది. అదే ఆర్ఆర్ఆర్ఆర్. సుజలాం భారత్ 2025లో భాగంగా.. ఈ ప్లాన్ చేసింది. జల్ జీవన్ మిషన్ లో ఈ 4ఆర్ లు ఉంటాయి. అందులో మొదటి ఆర్. అంటే రెడ్యూస్ (నీటి వినియోగం తగ్గించడం), రెండోఆర్. అంటే రీయూజ్, మూడో ఆర్. అంటే రీచార్జ్ (నీటి వనరుల లభ్యత పెంచుకోవడం, భూగర్భ జలాలు పెంచడం), ఇక నాలుగో ఆర్. అంటే రీసైకిల్ (నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం). జల శక్తి ఆధ్వర్యంలో, నీతి ఆయోగ్ సహకారంతో ఈ ప్లాన్ చేస్తోంది.దేశంలో పట్టణీకరణ విపరీతంగా పెరుగుతోంది. ఉద్యోగ, ఉపాధి, విద్య, ఇతర అవకాశాల కోసం జనం సిటీల బాట పడుతున్నారు. అయితే, దీనికి తగినట్టు వాటర్ అందుబాటులో లేదు. అందుకే మహా నగరాల్లో నీటి కటకట ఏర్పడుతూ ఉంటుంది. పెరుగుతున్న పట్టణీకరణకు సరిపడా నీటిని అందుబాటులో ఉంచడానికి ఏం చేయాలనే దానిపై కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో కొత్త స్లోగన్ తీసుకొచ్చింది.సుజలాం భారత్ విజన్ కింద కొన్ని కొత్త కార్యక్రమాలు చేపట్టనుంది. దేశంలోని రాష్ట్రాలు, కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లనుంది. ఈ ప్రాజెక్టులో నదులను పునరుజ్జీవం చేయడం, వాటర్ మేనేజ్ మెంట్, టెక్నాలజీ ఆధారంగా నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంచడం, సురక్షిత మంచినీటి సరఫరా లాంటివి ఏర్పాటు చేయడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది.సరైన తాగు నీరు లేకపోవడం వల్ల దేశంలో కొన్ని కోట్ల మంది ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరైన నీటి లభ్యత లేకపోవడం వల్ల శానిటేషన్ సమస్య ఏర్పడుతోంది. అనారోగ్యాల పాలవుతున్నారు. న్యూట్రిషన్ కూడా అందడం లేదు. ఇలాంటి సమస్యలు అన్నిటికీ పరిష్కారం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.నదుల పునరుజ్జీవం కోసం నమామి గంగే లాంటి ప్రాజెక్టులు ఇంకా చేపట్టడానికి అవకాశం ఉంది. దేశంలో ఉన్న ఇతర నదుల విషయంలో కూడా ఇలాంటి నినాదంతో ముందుకెళ్లనుంది. ఇప్పటివరకు సుమారు 15 కోట్ల మందికి జల్ జీవన్ మిషన్ ద్వారా ట్యాప్ వాటర్ అందించినట్టు చెబుతున్న ప్రభుత్వం 2028 నాటికి దేశంలోని ప్రతి ఇంటికి ట్యాప్ వాటర్ అందించాలనే టార్గెట్ చేసింది. ప్రతి ఇంట్లో ప్రతి మనిషికి రోజుకు కనీసం 55 లీటర్ల నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే భూగర్భ జలాలను పెంచే క్రమంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ మీద ఫోకస్ చేయనుంది.

## వివాదంలో పొంగులేటి కుమారుడు

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్షా రెడ్డి మీద వట్టినగులపల్లిలో భూమి ఆక్రమణ దౌర్జన్యంలో హత్యాయత్న కేసు నమోదు అయినా ఎఫ్ఐఆర్ మార్చేశారని భారత రాష్ట్ర సమితి నేతలు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో మంత్రి కుమారుడు 70 మంది బౌన్సర్లు బృందంతో మూడు ఎకరాల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. అక్కడ ఉన్న వారిపై దాడి చేసి, హద్దుల గోడలు కూల్చి వేశారు. పశువుల షెడ్‌ను ధ్వంసం చేశారు. పొంగులేటి కుటుంబానికి చెందిన కంపెనీ వట్టి నాగులపల్లిలో ఓ ప్రాజెక్ట్ చేపట్టింది. ఆ ప్రాజెక్టు పక్కనే ఈ భూమి ఉన్నట్లుగా తెలుస్తోంది. దాడి చేసినవారు మాఫియా గ్యాంగ్‌లా ప్రవర్తించి, భూమి హద్దుల గోడలు కూల్చి, ఆవుల షెడ్‌ను ధ్వంసం చేశారని ప్రత్యక్ష సాక్షులు పోలీసులుకు చెప్పినట్లుగా తెలుస్తోంది. సెక్యూరిటీ గార్డులపై దాడి చేసి, వారిని తీవ్రంగా గాయపరిచారు. భయభ్రాంతులైన భూమి యజమానులు సైబరాబాద్ పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారని ఓ యువ పోలీస్ అధికారి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసు పెట్టారని బీఆర్ఎస్ నేతలంటున్నారు. అధికారి 120 మంది పోలీసులతో స్థలానికి చేరుకుని, బౌన్సర్ల బృందాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. మంత్రి కుమారుడు , కుటుంబ సభ్యులు ఘటన సమయంలో అక్కడే ఉన్నారని, వారిని కూడా అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపారు. అయితే వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పలుకుబడితో ఆ అధికారిని బదిలీ చేయించారని చెబుతున్నారు. చివరికి, హైదరాబాద్ పోలీసులు రెండు వైపులా కేసులు నమోదు చేశారు, కానీ ప్రధాన ఆరోపణలు అయిన హత్యాయత్నం, భూమి ఆక్రమణ పేర్కొనకుండా చిన్న కేసులుగా మార్చారని అంటున్నారు. ఈ ఆరోపణలపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైపు నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడిపై గతంలోనూ ఈడీ కేసులు ఉన్నాయి. అత్యంత ఖరీదైన వాచ్‌లను ఆయన స్మగ్లింగ్ ద్వారా తెప్పించుకున్నారని చెన్నైలోని కస్టమ్స్ శాఖ అధికారులుకేసులు పెట్టారు. ఈడీ కూడా కేసులు నమోదు చేసింది. పలుమార్లు విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. అయితే ఆయన హాజరయ్యారో లేదో మాత్రం స్పష్టత లేదు.

## 40,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో తాము అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60,000 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు.త్వరలోనే మరో 40,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. మరోవైపు, వైద్యారోగ్యశాఖలో 7,267 పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని కాంగ్రెస్ సర్కారు చెప్పింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఈ శాఖలో 9,203 పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైద్యరంగంలో సాధించిన ప్రగతిపై సర్కారు విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలు తెలిపింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించింది. ఇందులో కొత్తగా 163 రకాల చికిత్సలను చేర్చినట్లు వివరించింది. ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచుతున్నామని చెప్పింది.తెలంగాణలో కొత్తగా 9 ప్రభుత్వ వైద్య కాలేజీలను ఏర్పాటు చేశామని, దీంతో అదనంగా 450 ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయని పేర్కొంది. 16 కొత్త నర్సింగ్ కళాశాలల వల్ల తెలంగాణలో వాటి సంఖ్య 37కు చేరిందని చెప్పింది. రెండేళ్లలో 28 పారామెడికల్ కళాశాలలను సర్కారు ప్రారంభించినట్లు తెలిపింది.

# సమన్వయమే.. విజయానికి కీలకం

కార్పొరేట్ సంస్థల్లో చేరిన యువ ఉద్యోగులు జూనియర్స్, సీనియర్స్, ఇతర విభాగాలలో ఉండే వారిని సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యం. భిన్న వ్యక్తిత్వాలు, మనస్తత్వాలున్న వారితో పనిచేస్తున్నప్పుడు ఏదో ఒక సందర్భంలో అక్కడి అంతర్గత రాజకీయాల ప్రభావానికి గురికాక తప్పదు. యువ ఉద్యోగులు 'పని చేసుకుపోతుంటే సరిపోతుంది కదా' అనుకుంటారు. కానీ సంస్థల్లో మిత్రులు, ప్రత్యర్థులు, తటస్థులను గుర్తించి వారి మధ్య సమతుల్యత పాటిస్తూ పని సంస్కృతిని అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఇలాచేస్తేనే ఉద్యోగంలో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వీలవుతుంది. లిఖించని నియమాలతో కార్పొరేట్ రాజకీయాలు నడుస్తుంటాయి. వీటిని ఆకళింపు చేసుకోవడం ద్వారా విజయావకాశాలను మెరుగుపరుచుకోవచ్చు.



**మిత్రులతో ఇలా...**

రమేష్ ఒక సాఫ్ట్‌వేర్ డెవలపింగ్ సంస్థలో ట్రెయినీగా చేరాడు. విద్యార్థిగా కోడింగ్‌లో కొన్ని ప్రాజెక్టులు సమన్వయం చేసినట్లు ఇంటర్వ్యూలో చెప్పాడు. దీంతో ఒక క్లిష్టమైన కోడింగ్ ప్రాజెక్ట్‌లో అతడికి పని కేటాయించారు. అక్కడ రమేష్‌కు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. ఒక దశలో ప్రాజెక్ట్ విఫలం అవుతుందని ఆవేదనకూ గురయ్యాడు. పురోగతి గురించి సీనియర్ ఇంజినీర్ సమాచారం కోరినప్పుడు తన పరిస్థితి వివరించి అతడు ఆవేదన చెందాడు. తన సామర్థ్యానికి ఇది చాలా చిన్న సమస్యగా భావించిన అతడు ఈ ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సహోద్యోగుల నుంచి ఎదురయ్యే ప్రతిబంధకాలను ఊహించలేదు. ఈ పని సులభంగా చేయగలననుకున్నాడు. సమస్యను అర్థం చేసుకున్న సీనియర్ ఇంజినీర్ ప్రకాష్ ఇతర సభ్యులతో ఎదురయ్యే ఇబ్బందులను రమేష్‌కు వివరించి, బృందంతో ఎలా మెలగాలో తెలిపాడు. సహోద్యోగులను బృంద సభ్యులుగానే కాకుండా మిత్రులుగా భావించి సహాయం తీసుకుంటే వృత్తిలో వేగంగా ఎదగగలమని, కార్పొరేట్ విజయానికి ఇతరుల సహకారం శక్తిమంతమైన ఆయుధమని ఈ సంఘటనతో రమేష్ అర్థం చేసుకున్నాడు. ఎంతటి విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఇతరులతో మమేకం కావాలని తెలుసుకోవడంతో అతడు ప్రకాష్‌కు మంచి స్నేహితుడయ్యాడు.

**ప్రత్యర్థులు**

ఒక మార్కెటింగ్ సంస్థలో సేల్స్ బృందంలో చేరిన స్వప్న టీమ్ లీడర్ కావాలన్న దృఢ సంకల్పంతో పని చేస్తోంది. తనలాగే ప్రయత్నిస్తున్న ఉదయ్ స్వప్న తనకు పోటీగా ఉందని భావించాడు. ఆమె చేసే ప్రతి పనిలోనూ ఆటంకాలు కలిగిస్తూ, ఆమెకు లీడర్ అయ్యే లక్షణాలు లేవన్న అభిప్రాయం కలిగించి, ఆమె సరైన అభ్యర్థి కాదనేలా చేయాలనుకున్నాడు. చివరకు యాజమాన్యం స్వప్ననే టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది. దీంతో ఉదయ్‌కు నిరాశే మిగిలింది. ఎన్ని పొరపాట్లు చూపినప్పటికీ యాజమాన్యం స్వప్నను ఎలా ప్రమోట్ చేసిందో అర్థం చేసుకోలేకపోయాడు. అయితే అతడు సృష్టించిన ప్రతి అవరోధాన్ని స్వప్న సలహాగా తీసుకుంది. తనను తాను సరి చేసుకుంటూ, ప్రాజెక్టును మెరుగ్గా తయారు చేసుకుంది. దాన్ని క్లయింట్‌కు అందించే సమయానికి ఎలాంటి లోపాలూ లేని ఒక మంచి ప్రాజెక్టుగా రూపొందించింది. దీంతో ఆమె ప్రతిభను సంస్థ గుర్తించి, పదోన్నతి కల్పించింది. ప్రతిచోటా ప్రత్యర్థులు ఉంటారు. అయితే వారిని గుర్తించి, వాళ్లు చేసిన వ్యాఖ్యలు, విమర్శలు, సవాళ్లను సలహాలుగా తీసుకుని, తనను తాను సరి చేసుకుంటే విజయం సాధించవచ్చు.

**తటస్థులు**

కొన్ని సవాళ్లతో కూడిన అంశాలను చర్చించే క్రమంలో ఉద్యోగుల మధ్య అభిప్రాయ భేదాలు రావడం సాధారణమే. యువ ఉద్యోగుల్లో సహజమైన వాద ప్రతివాదనలు, విజయం సాధించాలన్న తపన సంఘర్షణలకు మూల కారణమవుతాయి. రవి ఒక బహుళ జాతి సంస్థలో ట్రెయినీగా చేరాడు. బృందంలో సీనియర్ ఉద్యోగులుగా ఉన్న రాము, రాజేష్‌లు ప్రతి అంశంలోను ఏదోలా సమస్య సృష్టించి ఘర్షణ పడేవారు. ఎవరికి వారు రవిని తమ వాదనకు మద్దతుగా మాట్లాడించే ప్రయత్నం చేసేవారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న అతడు ఇద్దరికీ సమాన దూరం పాటిస్తూ, సమయస్ఫూర్తితో వారిని బ్యాలెన్స్ చేస్తూ, సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించేవాడు. ఒక క్లయింట్‌ను సంస్థకు పరిచయం చేసే క్రమంలో వారిద్దరూ పోటీపడ్డారు. సరైన సమయంలో రవి చొరవ తీసుకుని.. రాజేష్ తన సత్సంబంధాలతో క్లయింట్‌ను సంపాదించినట్లు, రాము ధరకు సంబంధించిన సవాళ్ళను అధిగమించినట్లు ఇద్దరికీ ఆమోదయోగ్యమైన వాతావరణాన్ని సృష్టించాడు. దీంతో వాళ్లు సంస్థకు ఒక విలువైన కస్టమర్‌ను తీసుకువచ్చేలా చేశాడు. రవిలో విభేదాలను పరిష్కరించగల సామర్థ్యం గమనించిన యాజమాన్యం అతడిని టీమ్ లీడర్‌గా ప్రమోట్ చేసింది.

కార్పొరేట్ సంస్థల్లో చేరాలని ఆశించే యువ ఉద్యోగార్థులు ప్రతి కార్యాలయంలోనూ అదృశ్య రాజకీయాలు ఉంటాయని అర్థం చేసుకోవాలి. వీటిని ఎవరూ చెప్పరు, పుస్తకాల్లో రాసి ఉండవు. కానీ అవి ప్రతి చోటా ఉంటాయి. వీటిని అర్థం చేసుకున్నవారే విజయం సాధించగలరు. మనం ఎవరికి అనుకూలంగా ఉండాలన్నది ముఖ్యం కాదు. రాజకీయాలకు అతీతంగా ఎలా ప్రవర్తిస్తే కెరియర్‌లో విజయవంతంగా ముందుకు సాగగలమన్న కోణంలో ఆలోచించాలి. ఇలాంటి ఉద్యోగులే సంస్థల్లో మంచి ఫలితాలను సాధించగలరని గుర్తుంచుకోవాలి.

## పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయం దెబ్బతింటాయా?



భారతీయ వంటకాలు, ఆయుర్వేద వైద్యంలో పసుపును ఒక ముఖ్యమైన మసాలా దినుసు. అలాగే ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ఈ సుగంధ ద్రవ్యం అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపులో అత్యంత శక్తివంతమైనది. ఇది రోగనిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. అందుకే గాయం తర్వాత పసుపు పాలు తాగడం మంచిది. అయితే, అధికంగా తీసుకుంటే, పసుపు కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. పసుపులో ఆక్సలేట్లు ఉంటాయి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే మూత్రంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఇది కాల్షియం ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. గతంలో మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. మరొక నివేదిక ప్రకారం.. ఇతర మందులు లేదా అనారోగ్యాలతో పాటు పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల కూడా కొంతమందిలో ఆక్సలేట్ నెఫ్రోపతి (మూత్రపిండాల నష్టం) కేసులు వస్తున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. సాధారణ ఆహారంలో పసుపు సాధారణంగా సురక్షితమైనదని, కొన్నిసార్లు కాలేయ వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తించింది. అయితే ఇటీవలి సంవత్సరాలలో ప్రజలు అధిక మోతాదులో పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభించారు. తీవ్రమైన ఔషధ-ప్రేరిత కాలేయ గాయం, కాలేయ వైఫల్యం, కొన్నిసార్లు హెపాటో-మూత్రపిండ సిండ్రోమ్ 1-4 నెలల్లో గమనించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. పసుపులో పైపెరిన్ (నల్ల మిరియాలు సారం) ఉన్నప్పుడు ఈ సమస్యలు తీవ్రమవుతాయి. ఇది శోషణను గణనీయంగా పెంచుతుంది. తీవ్రమైన మూత్రపిండ/కాలేయ వ్యాధి లేకపోతే వంటలో రోజుకు సగం లేదా ఒక టీస్పూన్ పసుపు (సుమారు 2-3 గ్రా) తీసుకోవడం సాధారణంగా సురక్షితమేనంటోంది. ఇప్పటికే మూత్రపిండాల వ్యాధి, మూత్రపిండాల్లో రాళ్లు, కాలేయ వ్యాధి (కొవ్వు కాలేయం, హెపటైటిస్, మొదలైనవి), పిత్తాశయ రాళ్లు ఉన్నవారు లేదా రక్తాన్ని పలుచబరిచే మందులు, రోగనిరోధక శక్తిని తగ్గించే మందులు, టాక్రోలిమస్ మొదలైనవి తీసుకుంటున్నవారు వైద్యుడిని సంప్రదించకుండా సూచించిన మోతాదుకు మించి పసుపు తీసుకోకూడదని చెబుతోంది. పసుపు/కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకున్న తర్వాత కామెర్లు, ముదురు రంగు మూత్రం, తీవ్రమైన అలసట, కుడి పొత్తికడుపు పైభాగంలో నొప్పి లేదా ఆకస్మిక మూత్రపిండాల సమస్యలు వంటి లక్షణాలను మీరు ఎదుర్కొంటే మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తోంది.

## ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా



పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4-6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు.

మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక రోజు పళ్లు తోముకోకపోవడం చిన్న విషయమేమీ కాదు. మీ మొత్తం శరీర ఆరోగ్యాన్ని రక్షించడానికి రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడం తప్పనిసరి.

# మరిన్ని ఛాన్స్‌లిస్తే..



ఖాళీ సమయాల్లో యార్కర్, రివర్స్ స్వింగ్ గురించి మరింతగా తెలుసుకోవడానికి యూట్యూబ్‌లో వసీమ్ అక్రమ్, జహీర్ ఖాన్‌ల వీడియోలు చూస్తుంటానని ఓ సందర్భంలో ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ చెప్పాడు. అలా నేర్చుకున్న దాన్ని టీ20 క్రికెట్లో విజయవంతంగానే అమలు చేశాడతడు. అతడు ఊరికే ఏమీ పొట్టి ఫార్మాట్లో 100 వికెట్ల మైలురాయిని అందుకున్న భారత తొలి బౌలర్ కాలేదు. కానీ దక్షిణాఫ్రికాపై రాంచి, రాయ్‌పుర్‌లో అర్ష్‌దీప్ వేసిన స్పెల్స్ ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్‌కు వన్డేల్లో నిలకడగా అవకాశాలు ఇవ్వాలని చెబుతున్నాయి. 2/64, 2/54.. ఈ గణాంకాలేమీ గొప్పగా అనిపించకపోవచ్చు. కానీ దక్షిణాఫ్రికా స్కోరు (332బీ 362/6) చూస్తే ఆ గణాంకాలు భిన్నంగా కనపడతాయి. రెండు మ్యాచ్‌ల్లోనూ అర్ష్‌దీప్ ఛేదనలో లైట్లకింద, భారీగా మంచు కురుస్తుండగా బౌలింగ్ చేయాల్సివచ్చింది. కానీ ఏ దశలోనూ అతడు బ్యాటర్లకు తనపై ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవకాశమివ్వలేదు. పేసర్లలో అత్యుత్తమ ఎకానమీ (రాంచిలో 6.4, రాయ్‌పుర్‌లో 5.4)ని నమోదు చేశాడు.సహకారం లేని పిచ్‌పై డికాక్, యాన్సెన్ వంటి బ్యాటర్లను కట్టడి చేయాలన్నా, ఔట్ చేయాలన్నా ఎంతో నైపుణ్యం ఉండాలి. ఫీల్డింగ్‌కు అనుగుణంగా బౌలింగ్ చేసే సామర్థ్యం ఉండాలి. బుమ్రా, సిరాజ్‌ల గైర్హాజరీలో బాధ్యతాయుతంగా బౌలింగ్ చేశాడు అర్ష్‌దీప్. ఇంకొక్కరైనా సహకరించే ఉంటే సిరీస్ ఇప్పటికే భారత్ సొంతమయ్యేది. రాయ్‌పుర్‌లో హర్షిత్ ఓవర్‌కు ఏడుకు పైగా, ప్రసిద్ధ్‌కృష్ణ ఓవర్‌కు పదికిపైగా పరుగులు సమర్పించుకున్నారు. 26 ఏళ్ల అర్ష్‌దీప్ మాత్రం రెండు వన్డేల్లోనూ ఆకట్టుకున్నాడు. తొలి వన్డేలో దక్షిణాఫ్రికా ఆఖరి పవర్‌ప్లేలో మూడు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చిన అతడు.. బర్గర్‌ను ఔట్ చేశాడు కూడా. హోరాహోరీ సాగిన పోరులో అతడి స్పెల్ చాలా కీలకమైంది. బర్గర్ ఔటైన 47వ ఓవర్ మెయిడిన్ కావడం విశేషం. అర్ష్‌దీప్ కచ్చితమైన షార్ట్ పిచ్ బంతులు వేశాడు. బ్యాటర్లు తనను తేలికగా అంచనా వేయకుండా ఉండేందుకు వైవిధ్యంగా బంతులు ఎలా వేయాలో అర్ష్‌దీప్ నేర్చుకున్నాడని అతడి చిన్ననాటి కోచ్ జస్వంత్ రాయ్ చెప్పాడు. బౌలర్‌గా అర్ష్‌దీప్ ఎంతో పరిణతి సాధించాడని, మానసికంగా దృఢంగా మారాడని అన్నాడు.

**ఆడింది 13 వన్డేలే..**

అర్ష్‌దీప్ ఇప్పుడు విశాఖపట్నంలో జరిగే నిర్ణయాత్మక మూడో వన్డేలో మరింత మెరుగ్గా బౌలింగ్ చేయాలనే ఉత్సాహంతో ఉన్నాడు. అక్కడ మంచు ప్రభావం తొలి రెండు వన్డేల్లో ఉన్నంత ఉండకపోవడం అర్ష్‌దీప్‌కు అతడి సహచరులకు కలిసొచ్చే అంశమే. అయితే అర్ష్‌దీప్ ఇప్పటికే ఎంతో మెరుగయ్యాడని, నిలకడ సాధించాడని 2023 డిసెంబరు తర్వాత అతడి గణాంకాలు చూస్తే అర్థమవుతుంది .ఈ కాలంలో అతడు 10 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టాడు. ఎకానమీ అయిదు మాత్రమే. అయితే గణాంకాలు మెరుగ్గానే ఉన్నా వన్డేల్లో అర్ష్‌దీప్‌కు తగినన్ని అవకాశాలు రాలేదనే చెప్పాలి. 2022 నవంబరులో వన్డే అరంగేంట్ర చేసిన అతడు.. ఇప్పటివరకు ఆ ఫార్మాట్లో 13 మ్యాచ్‌లే ఆడాడు. 2025 ఫిబ్రవరిలో వన్డే అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా మాత్రం ఇప్పటికే 10 వన్డే మ్యాచ్‌లు ఆడేశాడు. 2021లో అరంగేట్రం చేసిన ప్రసిద్ధ్ 20 వన్డేల్లో బరిలోకి దిగాడు. 9.33, 9, 7.42, 6.54, 10.20.. గత అయిదు వన్డేల్లో అతడి ఎకానమీ రేట్ ఇది. 2027 వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న నేపథ్యంలో బుమ్రా, సిరాజ్‌లకు బ్యాకప్‌గా భారత్‌కు సమర్థులైన పేసర్లు అవసరం. జట్టు కూర్పు డిమాండ్ చేస్తే తాను మూడో పేసర్‌ను కాగలనని అర్ష్‌దీప్ ఇప్పటికే చాటుకున్నాడు. ఈ నేపథ్యంలో వన్డేల్లో అతడికి మరిన్ని అవకాశాలు ఇవ్వడం అవసరం.

# మెరిసిన షమి.. బెంగాల్ విజయం



పేసర్ మహ్మద్ షమి (4/13), ఆకాశ్ దీప్ (3/27) విజృంభించడంతో సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో బెంగాల్‌కు మరో విజయం దక్కింది. గురువారం జింఖానా మైదానంలో జరిగిన గ్రూపు-సి మ్యాచ్‌లో బెంగాల్ 7 వికెట్ల తేడాతో సర్వీసెస్‌పై గెలుపొందింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' షమి దెబ్బకు తొలుత సర్వీసెస్ 18.2 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. బెంగాల్ 15.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అభిషేక్ పోరెల్ (56బీ 29 బంతుల్లో 8ఐ4, 2ఐ6), కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (58బీ 37 బంతుల్లో 7ఐ4, 1ఐ6) చెలరేగి బెంగాల్‌కు విజయాన్ని అందించారు.

గుజరాత్‌పై బరోడా పైచేయి: బరోడా వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన గ్రూపు-సి మ్యాచ్‌లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో గుజరాత్‌ను ఓడించింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య బరిలో ఉండటంతో భద్రత కారణాల దృష్ట్యా జింఖానా మైదానం నుంచి ఉప్పల్ స్టేడియానికి ఈ మ్యాచ్‌ను తరలించారు. రాజ్ లింబాని (3/5), అతిత్ సేథ్ (2/14), హార్దిక్ పాండ్య (1/16), కృనాల్ పాండ్య (1/25) దెబ్బకు మొదట గుజరాత్ 14.1 ఓవర్లలో 73 పరుగులకే కుప్పకూలింది. బరోడా 6.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. శష్వంత్ రావత్ (30 నాటౌట్‌బీ 19 బంతుల్లో 6ఐ4), విష్ణు సోలంకి (27బీ 15 బంతుల్లో 4ఐ4, 1ఐ6), హార్దిక్ (10బీ 6 బంతుల్లో 2ఐ4) రాణించారు.

హైదరాబాద్ జోరు: హైదరాబాద్ జోరుమీదుంది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో నాలుగో విజయంతో అదరగొట్టింది. గురువారం గ్రూపు-బి మ్యాచ్‌లో హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో జమ్ముకశ్మీర్‌పై విజయం సాధించింది. మొత్తం 16 పాయింట్లతో గ్రూపు-బి పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన జమ్ముకశ్మీర్ 19.3 ఓవర్లలో 112 పరుగులకు ఆలౌటైంది. హైదరాబాద్ బౌలర్లు సి.వి.మిలింద్ (3/31), 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' నితిన్ సాయి యాదవ్ (3/17), రక్షణ్‌రెడ్డి (2/21) విజృంభించారు. హైదరాబాద్ 15.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తనయ్ త్యాగరాజన్ (50బీ 33 బంతుల్లో 7ఐ4, 1ఐ6), ప్రజ్ఞయ్‌రెడ్డి (31 నాటౌట్‌బీ 29 బంతుల్లో 4ఐ4, 1ఐ6) రాణించి హైదరాబాద్‌కు విజయాన్ని అందించారు.ఆంధ్ర హవా: ఆంధ్ర హవా కొనసాగుతోంది. గురువారం జరిగిన గ్రూపు-ఎ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో చత్తీస్‌గఢ్‌ను చిత్తుచేసింది. గ్రూపులో నాలుగో విజయంతో ఆంధ్ర 16 పాయింట్లతో పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. మెరుగైన నెట్ రన్‌రేట్‌తో ముంబయి (16 పాయింట్లు) అగ్రస్థానంలో ఉంది. కెప్టెన్ మన్‌దీప్ ఖరె (44బీ 35 బంతుల్లో 6ఐ4), శశాంక్ సింగ్ (46బీ 29 బంతుల్లో 3ఐ4, 3ఐ6) రాణించడంతో తొలుత చత్తీస్‌గఢ్ 6 వికెట్లకు 158 పరుగులు సాధించింది. శశికాంత్ (2/36), పృథ్వీరాజ్ (2/35), యశ్వంత్ (2/24) రెండేసి వికెట్లు తీశారు. అనంతరం ఆంధ్ర 18.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' షేక్ రషీద్ (59 నాటౌట్‌బీ 44 బంతుల్లో 4ఐ4, 2ఐ6), అశ్విన్ హెబ్బర్ (50బీ 40 బంతుల్లో 4ఐ4, 1ఐ6) అర్ధ సెంచరీలతో జట్టును గెలిపించారు.



# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!



చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com